ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం। 27। ఆగస్టు। 2025 పేజీలు 5

# రేషన్ డీలర్ల కలెక్టరేట్ ముట్టడి

3



## కమీషన్ వెంటనే చెల్లించాలని డిమాండ్



## ఆకట్టుకున్న వినాయకుడి ఆకృతి

సదాశివనగర్ ఆగస్టు 26 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్లో గల సాయి విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకారంలో విభిన్న రీతిలో ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించారు. దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓం గణేశాయ నమః

రెంజల్, ఆగష్టు 26(ప్రజాజ్యోతి ): బుధవారం రోజున వినాయక చవితి పురస్కరించుకొని భక్తులతో పూజలు అందుకోవడానికి వినాయక విగ్రహాలు మండపాలకు కదులుతున్నాయి. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వినాయక విగ్రహాలు తీసుకెళ్లే తరుణంలో విద్యుత్ తీగలు తగలకుండా, వినాయక విగ్రహాలను దించే సమయంలో జాగ్రత్తలు పాటించి కుల,మత,బేదాల కతీతంగా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండప నిర్వాహకులకు అధికారులు తెలియజేశారు.





## క్రీడోత్సవం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జాతీయ క్రీడలు ఫోర్ట్ వారి సహకారం తో మంగళవారం ప్రారంభించడం జరిగింది. మండలంలోని పది పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

# అప్పు తిరిగి చెల్లించకుంటే ఇంటిని వేలం వేస్తాం



## మైక్రోఫైనాన్స్ కంపెనీ బెదిరింపులు

### మనస్తాపంతో వ్యక్తి బలవన్మరణం

భిక్కనూరు ఆగస్టు 26(ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన బండి రాజు కిరాణా షాపు తో పాటు చిట్టీలు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.అయితే కొంతకాలం క్రితం మైక్రో ఫైనాన్స్ అనే ప్రైవేటు కంపెనీలో ఇల్లు తనక పెట్టి కొంత డబ్బు అప్పుగా తీసుకొన్నాడు.ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో అప్పులు పెరిగిపోవడంతో,మైక్రో ఫైనాన్స్ కు సంబంధించిన అప్పును నెలనెలా చెల్లించలేక వాయిదా వేస్తూ వచ్చాడు.మైక్రో ఫైనాన్స్ వాళ్ళు గత రెండు రోజుల నుండి ఇంటికి వచ్చి రుణం చెల్లించాలని ఒత్తిడి చేయడం తో పాటు రేపటి లోగా కట్టకపోతే తనకా పెట్టిన ఇంటిని వేలం వేస్తామని బెదిరించడంతో, పదిమందిలో పరువు పోతుందని తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం రోజు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ,తల్లి ఉన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముఖ ఆధారిత హాజరు



నాగిరెడ్డిపేట్,ఆగస్టు26(ప్రజాజ్యోతి) నాగిరెడ్డిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ద్వారా విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు చేసినట్లు కళాశాల ఇంచార్జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ విధమైన హాజరును నమోదు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరును నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కాలేకపోవడం, ఒక పూట కళాశాలకు వచ్చి మరొక పూట రాకపోవడం వంటి వాటిని అరికట్టడానికి ఎఫ్ఆర్ఎస్ ప్రక్రియ పనిచేస్తుందని, విద్యార్థులు కళాశాలకు హాజరు కాకపోతే వెంటనే వారి తల్లిదండ్రుల ఫోన్ కి సందేశం వెళు _ంది.ఈ హాజరు రోజులో ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నమోదు చేయబడుతుంది.ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాకుండా, డ్రాప్ అవుట్స్ ను తగ్గించవచ్చు. దీనివలన మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, ఆయన తెలిపారు.నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో 93 మంది,ద్వితీయ సంవత్సరం లో 55 మంది విద్యార్థులు తమ హాజరుని ఎఫ్ఆర్ ఎస్ పద్ధతి ద్వారా హాజరును నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

## ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలి




నాగిరెడ్డిపేట్,ఆగస్టు26(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో గంటల ప్రాతిపదికన బోధించే ఉపాధ్యాయులకు ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల అవర్లీ బేస్, కాంట్రాక్ట్ బేసిక్ ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్ల కార్డులు ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో గంటల ప్రతిపాదికన విద్యా బోధన చేపడుతున్న 18 మంది ఉపాధ్యాయులకు గత ఐదు నెలలుగా ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయకపోవడంతో ఉపాధ్యాయులు కుటుంబ పోషణ తో పాటు, పాఠశాలకు రావడానికి కనీస చార్జీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని .గంటల ప్రాతిపదికన విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు గత ఏప్రిల్, మే జూన్, జూలై, ఆగస్టు,నెలలతో కలిపి ఐదు నెలల వేతనాలు రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గంటల ప్రాతిపదికన బోధించే ఉపాధ్యాయులతో పాటు, కాంట్రాక్ట్ బేసిక్ ఉపాధ్యాయులు, అవుట్ సోర్సింగ్ కు సంబంధించిన ఫిజికల్ డైరెక్టర్,కంప్యూటర్ ఆపరేటర్,అటెండర్,నైట్ వాచ్ మెన్ లకు సంబంధించిన వేతనాలను ప్రభుత్వం వెంటనే మంజూరు విడుదల చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్,ఓం కృష్ణ,సందీప్,సుచరిత, గంగారాం,రియాజ్, బసవయ్య, జ్యోతి, శిరీష, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## క్రేడా ఆధ్వర్యంలో గణేశుని విగ్రహాల పంపిణీ



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26. (ప్రజాజ్యోతి) కామారెడ్డి క్రెడా అధ్యక్షులు లక్ష్మి నర్సా గౌడ్ ఆధ్వర్యంలో వారి సొంతంగా 150 మట్టి వినాయకులు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బంగారు దేవదాస్,ప్రధాన కార్యదర్శి రామ్ చందర్ నాయక్, కోశాధికారి మాదాసు రాజలింగం గారు,క్రెడా కార్యవర్గం జి. రాజ్ కుమార్, రాధా కిషన్ రెడ్డి, శంకర్ గౌడ్ ,రమేష్ గౌడ్, గంజి సతీష్ గుప్త ,శంకర్ నాయక్, మహేందర్ ,లక్ష్మీరాజ్యం, మరియు క్రెడా సభ్యులు ఆకుల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ ఉత్సవాల రూట్ మ్యాప్ పరిశీలించిన జిల్లా ఎస్పీ

### ఎస్పి యం.రాజేశ్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 26. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా బాన్సువాడ, గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా, భద్రతతో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేపట్టింది. బాన్సువాడ పట్టణంలో గణేశ్ ప్రతిష్టాపన మరియు నిమజ్జన ప్రదేశాలను జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర, స్వయంగా సందర్శించి పరిశీలించారు. గ్రామ చావిడి నుండి సంగమేశ్వర కాలనీ చౌరస్తా,చమన్ చౌరస్తా మార్గంగా కల్కి చెరువులో జరిగే నిమజ్జన మార్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, పట్టణ ఎస్హెచ్ఓ అశోక్, స్పెషల్ బ్యాచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అడవి పందుల దాడుల్లో మొక్కజొన్న పంట ధ్వంసం



రాజంపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రానికి చెందిన రైతు కే. అయూబ్ హుస్సేన్ (తండ్రి: కె. ముంతాజ్ హుస్సేన్) తన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 535లో మొక్కజొన్న పంటను కష్టపడి సాగు చేశాడు. అయితే గుంపులుగా దూసుకొచ్చిన అడవి పందులు 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న మొత్తం పంటను ధ్వంసం చేశాయి. ఈ ఘటనపై రైతు అయూబ్ హుస్సేన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “అడవి పందుల దాడి నుంచి రక్షణ కల్పించాలని ప్రతి సంవత్సరం వ్యవసాయ అధికారులకు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదు” అని వాపోయారు. పంట నష్టంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ, తక్షణమే పంట రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. “పందులను తరిమికొట్టడానికి రైతులు ఎన్నో మార్గాలు ప్రయత్నిస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలి. అలాగే, నష్టపోయిన మొక్కజొన్న పంటకు నష్టపరిహారం మంజూరు చేయాలి” అని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## గుర్జల్‌లో మినీ బస్టాండ్ ప్రారంభం

గాంధారి, ఆగష్టు 26 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గుర్జల్ గ్రామంలో మంగళవారం రోజు గ్రామ పెద్దల సహకారంతో, నోబెల్ యూత్ ఆధ్వర్యంలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేశారు. ఈ బస్టాండ్‌ను కొబ్బరికాయ కొట్టి గ్రామ పెద్దలు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “ప్రయాణికుల సౌకర్యం కోసం బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలందరికీ ఇది ఉపయోగకరంగా ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లక్ష్మణ్, విడిసి చైర్మన్ తానాజీ రావు, నోబెల్ యూత్ అధ్యక్షులు చందర్, అనిల్, నిసార్, నారాయణ, మాణిక్ రావు, సాయిలు, జావీద్, గంగారాం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుల పంపిణీ

రామారెడ్డి ఆగస్టు 26 (ప్రజాజ్యోతి). రామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకులను అందరూ పూజించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలపడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్, ఎంఈఓ ఆనంద్ కుమార్, ఏపీఓ ధర్మారెడ్డి,హెచ్ఎం ఆనంద్ కుమార్, మరియు మండల కార్యాలయ సిబ్బంది. పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





## కొత్త స్కూల్ భవనం కోసం రాస్తారోకో

కామారెడ్డి రూరల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి తమ పాఠశాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, ఆందోళన చేపట్టిన ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరవ తరగతి గదిలోని పైకప్పు పెచ్చులు సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా కూలిపోయాయి. ఆ సమయంలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం నిమిత్తం బయట ఉన్నారు. దాంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం విద్యార్థులతో కలిసి పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పెచ్చులు ఓడిన సమయంలో తరగతి గదిలో తమ పిల్లలు ఉంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పాఠశాల పరిస్థితి చూసిన కలెక్టర్ డిస్మెంటల్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలిచ్చారని గ్రామస్తులు పేర్కొన్నారు. అయితే అధికారులు మాత్రం గ్రామస్తులే పాఠశాలను డిస్మెంటల్ చేయాలని, అయితేనే తాము నూతన భవనానికి ముగ్గు వేస్తామని చెప్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. తాము ఏమైనా మెస్త్రీ పని చేసే వాళ్ళమా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ తమ పాఠశాలకు వచ్చి పరిస్థితి చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

## యూత్ అధ్యక్షుడిగా ఓంకార్ నాయక్



ఎల్లారెడ్డి ఆగస్టు 26, ( ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డి డివిజన్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా లింగంపేట్ మండలం ముంబోజీపేట్ తండాకు చెందిన బానోత్ ఓంకార్ నాయక్ ను ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఓంకార నాయక్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో నాకు డివిజన్ యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్న జిల్లా అధ్యక్షులకు ఎల్లారెడ్డి డివిజన్ బంజర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బంజారా యూత్ సమస్యలు ఏమైనా ఉన్నా తన వంతు పోరాటం చేసి కృషి చేస్తానని బంజర అభ్యున్నతి కోసం ఎల్లవేళలా సేవ చేస్తూ ముందుండి నడిపిస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ యూత్ అధ్యక్షుడు ఓంకార్ నాయక్ ను ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్, ప్రధానకార్యదర్శి బానోత్ శ్రీనివాస్ లు శాలువులతో సన్మానించారు.

## అయ్యవారిపల్లిలో వైద్య శిబిరం

బిక్కనూరు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం అయ్యవారిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఇప్పటివరకు 61 పేషెంట్లను పరీక్షించడం జరిగింది.12 మందికి ఆర్ డి టి టెస్ట్ చేయడం జరిగింది.దీనిలో ఎవరికి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ కాలేదు.గ్రామంలో ప్రతి ఇంటికి ఆశ కార్యకర్తలు వెళ్లి జ్వరం వచ్చిన వారిని గుర్తించడం, అనుమానిత కేసులను ఆర్ డి టి నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి పూజ, మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



ఎల్లారెడ్డి ఆగస్టు 26, (ప్రజా జ్యోతి) : కూకట్పల్లి కోర్టులో న్యాయవాది, ఈసీ మెంబర్ తన్నేరు శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడి సరికాదని పేర్కొన్నారు. అనుక్షణం న్యాయాన్ని పరిరక్షించేందుకు పనిచేసే న్యాయవాదులపై దాడి చేయడం న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమేనని వారు అభివర్ణించారు. దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నవీద్ పర్వేజ్, గోపాల్ రావు, సాయి ప్రకాష్ దేశ్పాండే, నామ శ్రీనివాస్, పండరి, నాగం సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

ఎల్లారెడ్డి,ఆగస్టు 26 (ప్రజా జ్యోతి) : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మట్టి గణపతులను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ని ప్రతిష్టించాలని సూచించారు. మట్టి గణపతి ని నిమజ్జనం చేసేటప్పుడు నీరు కలుషితం కాకుండా ఉంటుందన్నారు. రసాయానిక రంగులతో కూడిన గణపతిలను ప్రతిష్టిస్తే అది మోక్షం కాదని, దానికి తోడు నీరు కలుషితమ వుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, ఏ.ఈ వినోద్, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రేషన్ డీలర్ల కలెక్టరేట్ ముట్టడి

## కమీషన్ వెంటనే చెల్లించాలని డిమాండ్




కామారెడ్డి రూరల్ ఆగస్టు 26 ప్రజా జ్యోతి రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలోని రేషన్ డీలర్లు మంగళవారం కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు బారికేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్ మాట్లాడుతూ.. జిల్లాలో 577 మంది రేషన్ డీలర్లు ఉన్నారని తెలిపారు. గత 5 నెలల నుంచి ప్రభుత్వం నుంచి రావాల్సిన కమిషన్ రావడం లేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. బియ్యం పంపిణీ అయిపోగానే కమిషన్ వెయ్యాలని, ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే ఒకే దఫాలో కమిషన్ ఇవ్వాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో డీలర్లకు గౌరవ వేతనం 5 వేల గౌరవ వేతనం, క్వింటాలుకు 300 కమిషన్ ఇస్తామన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం విజయవంతంగా పూర్తయిందని, సాంకేతిక సమస్యలున్నా 3 నెలల బియ్యం పంపిణీ విజయవంతంగా పూర్తి చేసామని పేర్కొన్నారు. తమవి గొంతెమ్మ కోరికలు కావని, ప్రభుత్వాన్ని ముష్టి అడగడం లేదన్నారు. 5 నెలల కమిషన్ రాకపోవడంతో పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్తితులు నెలకొన్నాయన్నారు. సమాజంలో గుర్తింపు కోసమే రేషన్ షాపులు నడుపుతున్నామని, ఇప్పటికే చాలా మంది డీలర్లు ఉపాధి హామీ కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి న్యాయం చేస్తున్న ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం సురేందర్, మాజీ అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు, గౌరవ అధ్యక్షుడు లక్ష్మిపతి యాదవ్, హేంసింగ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రాజు, సంతోష్ రావు, శంకర్ రావు, లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి బకాయిలు వసూలు

నాగిరెడ్డిపేట్,ఆగస్టు26(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని బ్యాంకు నుండి తీసుకున్న బ్యాంకు లింకేజీ,సీఐఎఫ్, స్త్రీనిధి రుణాలను ప్రత్యేక బృందాలతో వసూళ్లు చేస్తున్నట్లు ఏపీఎం రాంనారాయణ గౌడ్ తెలిపారు.అందులో భాగంగా మంగళవారం సిబ్బందితో కలిసి బంజారా గ్రామంలో రూ.10 వేలు ఆత్మకూర్ లో రూ.50 వేలు,గోలిలింగాల రూ.10 వేల 453 చొప్పున రికవరీ చేసినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసిలు దత్తు,శ్రీనివాస్ రెడ్డి,సుజాత, వివోఏ లు రాజు,రమణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

భిక్కనూరు ఆగస్టు 26 (ప్రజా జ్యోతి). బిక్కడు మండల కేంద్రానికి చెందిన కౌసల్య దేవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జ్ఞాన ప్రకాశ్ రెడ్డి పాత హరిజనవాడలో మూడున్నర లక్షల వ్యయంతో గణేష్ మండప నిర్మాణ పనులను చేపట్టాడు.బుధవారం వినాయక చవితిని పురస్కరించుకొని, మంగళవారం రోజు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా మండపాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గంప గోవర్ధన్ మాట్లాడుతూ..సామాజిక విషయాల లో చురుకుగా పాల్గొంటూ...ప్రజా సమస్యలను తన సమస్యలుగా తీసుకొని మంచి మనసుతో సేవలందిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు .అదేవిధంగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేస్తున్నందుకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించడం జరిగింది. ఇలాంటి మంచి సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తి బి ఆర్ ఎస్ పార్టీకి ఎంతో అవసరమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బి ఆర్ఎస్ కార్యకర్తలు.

## పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ

### ఎస్సై ప్రభాకర్

బీబీపేట మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 26 బిబిపేట మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఎస్ఐ ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని విద్యార్థులను కళాకారుల చే పురవీధుల గుండా ర్యాలీగా వచ్చి ప్రధాన కూడలి వద్ద కళాకారులచే పాటలతో గ్రామ పెద్దలకు మట్టి వినాయకులను వాడాలని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రభాకర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను వాడవద్దని వాటికి ఉన్న రసాయనాల వల్ల నీటి కలుషితం జరుగుతుందని కాబట్టి మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి ఎస్ఐ ప్రభాకర్ మరియు పోలీసు బృందం కళాకారుల బృందం మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర ఉదయ్ కుమార్ బిబిపేట్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పుర ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల పంపిణీ



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 26.బిబిపేట మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ ఆవరణలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పెరుమండ్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మట్టి వినాయకులనే పూజించాలని చెప్పారు. మట్టి వినాయకులను కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులు వాడితే వాటికి ఉన్న రంగులతో కెమికల్స్ తో నీటి కాలుష్యం జరిగి జలచరాలకు మరియు జంతువులకు ప్రాణ హాని కలుగుతుందని ఈ సందర్భంగా వివరించారు. ఈ మట్టి వినాయకులను గత 11 సంవత్సరాలుగా భీబీపేట మండల కేంద్రంలో పంపిణీ చేస్తున్నామని డాక్టర్ పెరుమాండ్లు చెప్పారు. ఈ సంవత్సరం కామారెడ్డి డివిజన్ లోని ఆరు మండలాలతో పాటు కామారెడ్డి పట్టణంలో కూడా పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. వచ్చే వినాయక చవితి కి కామారెడ్డి డివిజన్ మొత్తం పంపిణీ చేసే విధంగా కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చత్రపతి శివాజీ ఫౌండేషన్ అధ్యక్షులు పెరుమానులు మరియు ఎస్ ఐ ప్రభాకర్ మరియు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫొటో గ్రాఫర్ మండల అధ్యక్షుడిగా లుక్క



కమ్మర్ పల్లి ఆగస్ట్ 26,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి పద్మశాలి మండపంలో మంగళవారం రోజున మండల ఫోటో గ్రాఫర్, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ కార్యవర్గం ను ఎనుకున్నారు. అధ్యక్షులు గా లుక్కా గంగాధర్ ను ఎనుకున్నారు. మండలం లోని ఫోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్ లు కలిసి ఎన్నుకునట్లు తెలిపారు.

## ఆహార భద్రత కార్డుల పంపిణీ

సిరికొండ: ఆగస్టు, 26 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం ముసిర్ నగర్ గ్రామంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా వచ్చినటువంటి ఆహార భద్రత కార్డులను పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన తర్వాత గ్రామానికి 294 రేషన్ కార్డులు రావడం వల్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు పేదవారికి ఆహారం అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు సంతోష్ నాయక్, కమ్మర్పల్లి ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, కిషోర్ గౌడ్, రామచందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, సీనియర్ నాయకులు గజల్ లాల్ నాయక్, గురిజల నరేష్, పి జగన్, పి రమేష్ బట్టు ఊమ్లా, పి నరేష్, బి రాజు, డి రాజు, డి రాములు, బట్టు తార, కారో బార్ మోతి సింగ్, ఎం జగ్గయ్య, జి తిరుపతి నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 235 రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

సిరికొండ :ఆగస్టు, 26( ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిరికొండ మండలం గాడ్కోల్ గ్రామంలో 235 రేషన్ కార్డులను డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గ్రామ సెక్రెటరీ మగ్దుమ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరి పాలనాలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలలోనే లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. ప్రజలు జీవితాంతం మర్చిపోలేని కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డీ నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.




## మట్టి గణపతుల పంపిణీ

సిరికొండ :ఆగస్టు, 26( ప్రజా జ్యోతి) కిడ్స్ పార్క్ స్కూల్ విద్యార్థులు మట్టి గణపతి లను పంపిణీ చేశారు.సిరికొండ మండలంలో గల కిడ్స్ పార్క్ స్కూల్ విద్యార్థులుస్వయంగా చిట్టి చిట్టి చేతులతో బొజ్జ గణపయ్యలను తయారు. మట్టితో చేసిన గణపతులను మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల్లో పంపించేశారు. అలాగే జిల్లా కాంగ్రెస్ డిసిసి ప్రధాన కార్యదర్శి వెలుమల భాస్కర్ రెడ్డి కి విద్యార్థులు చేసిన మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుమల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నపిల్లలు మట్టి గణపతులను చేసి పంపిణీ చేయడం పట్ల చిన్నప్పటినుండి పర్యావరణాన్ని కాపాడుతుంటే చాలా ఆనందంగా ఉందని వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు మట్టి వినాయకులను వాడాలని అవగాహన కల్పిస్తూ మట్టి గణపతులను పంపిణీ చేయడం పట్ల పాఠశాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ చిన్నారులకు మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించారు. వినాయక చవితి వస్తుందంటే పిల్లల సందడి మొదలవుతుంది. ప్రకృతికి అర్థం చెప్పే ఈ పండగ రోజున వినాయకుడి ప్రతిమని పూజించడం ఆనవాయితీ. అయితే రంగురంగుల వినాయకుడు అంటూ రసాయన విగ్రహాలు కాలుష్య కొరలుగా మారుతున్నాయి .నీరు, గాలి ,వాతావరణం కాలుష్యం కాకుండా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులుగా మట్టి వినాయకులనే వాడాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఆసిఫ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ కొట్టిన వ్యక్తికి ధైర్యం చెప్పిన డిసిసి ప్రధాన కార్యదర్శి

సిరికొండ: ఆగస్టు, 26( ప్రజా జ్యోతి) గత వారం క్రితం కొండాపూర్ గ్రామంలో కరెంట్ షాక్ తలిగిన కాంగ్రెస్ కార్యకర్త రామ్ సింగ్ ను సిరికొండ మండలం మూషీర్ నగర్ గ్రామం లో మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకొని పలకరించడానికి రావడం జరిగింది. ఏ విధంగా కరెంట్ షాక్ కొట్టిందా అడిగి తెలుసుకుని తొందరగా కోలుకోవాలని ఆయనకు ధైర్యాన్ని చెప్పారు.



## గిరిజన మహిళల శ్రావణమాస ఉపవాస దీక్షల విరమణ

ఎల్లారెడ్డి, ఆగస్టు 26, ( ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తండా, తిమ్మాపూర్ తండా , సోమర్యాగడి తండాలలో, మంగళవారం గిరిజన మహిళలు శ్రావణమాస ఉపాస దీక్షల విరమణ చేశారు . గిరిజన మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రావణ మాసంలో ఐదు మంగళవారాల ఉపవాస దీక్షలు చేపట్టి చివరి ఐదోవ మంగళవారం నాడు మహిళలు ఇంటి వద్ద నైవిద్యం చేసి తండాలో నిర్మించిన జగదంబమాత, సేవాలాల్ మహారాజ్, ఆలయం వద్ద చేరుకొని నెత్తిన నైవేద్యం తో ఐదుసార్లు ప్రదక్షిణలు చేసి జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ నిర్వహించిన అనంతరం నైవేద్యం సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లా, పాపల తాండా వాసులు ఆయురా రోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. పిదప ఉపవాస దీక్షను విరమించి బోజనాలు చేసిన అనంతరం గిరిజన మహిళలు చిన్నారులు ఆలయం వద్ద సంప్రదాయ నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ తండా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేష్, తండా పెద్దలు కిషన్, సర్దార్, శంకర్, దేవుల, జీవన్, దేవి సింగ్, వినోద్, మహిపాల్ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే

సిరికొండ: ఆగస్టు, 26( ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో గల కామదేను జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల వ్యవస్థాపకులు బాసెట్టి లింబాద్రి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించి నేటికీ 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతోమంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దామని, అదేవిధంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరు కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ.. మండలంలో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విద్యార్థులు మీరు సమయాన్ని సక్రమంగా వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. అంతేకాకుండా గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన జె అక్షయ జె సవీణ మరియు డిబేట్లో లో రాష్ట్ర 15వ ర్యాంకు సాధించిన బి శ్రీజను సన్మానించారు. ప్రథమ సంవత్సరంలో కళాశాల ప్రథమ సంవత్సర టాపర్గా నిలిచిన వి అశ్వితను ఐదువేల రూపాయల నగదు బహుమతితో సత్కరించారు

## బహరేన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి

ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్).. ఇందల్వాయి మండల కేంద్రంలోని. తిరుమన్ పల్లి గ్రామానికి చెందిన తిమ్మ జాడ నరసవ్వ కొడుకు తిమ్మ జాడ సంతోష్ గత కొన్ని రోజులుగా. ఓరెన్ జైల్లో ఉన్నట్టు సమాచారం. దీంతో మండల అధ్యక్షుడు ఆశ్రయించగా అధ్యక్షులు సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు బహరేన్ లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్



లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరు కల్సి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ, మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో... ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నకిడి లింబాద్రి (డిచుపల్లి), కర్రోల్ల లక్ష్మినర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి), జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు.గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్లు తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసేపని మంచో... చెడో అవగాహన లేకపోవడం ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు.యజమాని ఒత్తిడి వలన అమాయకులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విషయాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి 'క్షమాబిక్ష' లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచుపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మజడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరుతున్నారు.

# నష్టపోయిన సోయా రైతులను ఆదుకుంటాం



## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నీట మునిగిన పంటల పరిశీలన

రెంజల్, ఆగష్టు 26(ప్రజాజ్యోతి) : రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో మంగళవారం గోదావరి నది పరివాహక ప్రాంతాలలో సోయ పంటలను మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వర్షానికి గోదావరి, మంజీరా నీరు కలిసి నీటి ఉధృతి పెరిగి గోదావరి పరిసర ప్రాంతాలలో సోయా పంటలు నీటిలో మునిగి నష్టం వాటిల్లిన రైతులు అధైర్య పడి ఆందోళన చెందవద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని గుర్తు చేశారు. సోయ పంటలను పరిశీలించి సుమారు 300 నుండి 400 ఎకరాలు పూర్తిగా నీటిలో మునిగిన సోయా పంటల వివరాలు త్వరితగతిన సర్వే చేపట్టి జిల్లా అధికారుల యంత్రాంగానికి నివేదిక అందజేయాలని మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వరు ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించే విద్య బోధనను ఆకర్షితులై అనేక మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి అధిక మార్కులు తో ఉత్తీర్ణత సాధిస్తున్నారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులతో ఆయన ముచ్చటించి నాణ్యత పనులతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టే నిరుపేద కుటుంబాల లబ్ధిదారుల బిల్లులు త్వరితగతిన అందే విధముగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, గ్రంథాలయ చైర్మన్ అంతి రెడ్డి రాజిరెడ్డి,ఏసీపీ శ్రీనివాస్, సిఐ విజయ్ బాబు ఎస్సై చంద్రమోహన్, ఎంపీడీవో కమలాకర్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీవో రఫీక్, కాంగ్రెస్ పార్టీ మండల మండల నాయకులు జావిదోద్దీన్, సురేందర్ గౌడ్,ధనుంజయ్, సాయిబాబా గౌడ్ సాయగౌడ్, నితిన్ ఇమ్రాన్ బేగ్, రవి,రాజు కార్తీక్, కిరణ్, అబ్బోళ్ల, శ్రీను,మోహన్, అవేజ్, అనిల్,ఇందిరా,నిర్మల, స్వరూప పాల్గొన్నారు.



# మట్టి గణపతులను పూజిద్దాం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

ఇందూర్ నగరం, ఆగస్టు 26(ప్రజాజ్యోతి) :ధన్ పాల్ లక్ష్మి బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకృతి షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త మాట్లాడుతు ధన్ పాల్ లక్ష్మి బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు,ఇందూర్ నగరంలో మండపం నిర్వాహకులు కూడా పీఓపీ విగ్రహాలు కాకుండా వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో వినాయక పండగను జరుపుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇందూరు నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.